A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 118 బుధవారం నవంబర్ 15- 2023 పేజీలు 4. వేల :4 /

## టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు.



ఆంధ్ర ప్రగతి తిరుపతి నవంబర్ 14:
కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనేది ప్రధాన నిర్ణయం కావడం గమనార్హం. 114 జీవో ప్రకారం ఎంతమందికి అవకాశం ఉంటే అంతమందిని రెగులరైజ్ చేస్తామన్నారు.
తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం సమావేశమైన టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలపై చర్చించి వాటి అమలుకు ఆమోదం తెలిపింది. చైర్మన్ భూమన విలేకరులకు ఆ వివరాలు వెల్లడించారు. **మిగతాది 2లో...**

## టిడిపి బ్యాంక్ ఖాతాలపై సిఐడి గురి..!

ఆంధ్ర ప్రగతి మంగళగిరి నవంబర్ 14:
తెలుగుదేశం పార్టీ బ్యాంక్ ఖాతాల వివరాలు ఇవ్వాలని ఏపీ సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. తాడేపల్లిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఐడీ కానిస్టేబుల్ ఒకరు ఈ నోటీసులు ఇచ్చారు.పార్టీ ఖాతాల వివరాలు అందజేయాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కార్యాలయ కార్యదర్శి అశోక్బాబుకు నోటీసు ఇచ్చి వెళ్లారు సీఐడీ కానిస్టేబుల్. ఈనెల 18లోగా వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో సీఐడీ పేర్కొన్నది. స్కిల్ కేసుకు సంబంధించి పార్టీ ఖాతాలోకి వచ్చిన విరాళాల వివరాలు కావాలన్న సీఐడీ కోరింది. ఇప్పటికే సీఐడీ అధికారులు వేధిస్తున్నారంటూ ఇప్పటికే హైకోర్టును తెలుగుదేశం పార్టీ ఆశ్రయించింది.తెలుగుదేశం పార్టీ హయాంలో అమలు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు విషయంలో అవినీతి జరిగిందని సీఐడీ కేసు నోదు చేసింది. రెండున్నరేళ్ల కిందట కేసు నమోదు చేసి పలువుర్ని అరెస్టు చేశారు. అందరూ బెయిల్ పై విడుదలయ్యారు. ఇటీవల టీడీపీ అధినతే చంద్రబాబును ఏ 37గా చేర్చి ఆయనను కూడా రాత్రికి రాత్రే అరెస్టు చేశారు. కానీ చంద్రబాబుకు ఎలా లబ్ది కలిగిందో మాత్రం కోర్టుకు చెప్పలేకపోయారు. ఇటీవల చంద్రబాబుకు కోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ఇచ్చింది. బెయిల్ పిటిషన్ పై విచారణ జరగాల్సి ఉంది. గత విచారణలో అడ్వకేట్ జనరల్ అందుబాటులో లేకపోవడంతో వాయిదా కోరారు. పదిహేనో తేదీన విచారణ జరగాల్సి ఉంది. ఇప్పుడు పధ్నాలుగో తేదీన టీడీపీకి నోటీసులు ఇవ్వడం .. చంద్రబాబు బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా కోరడానికో లేకపోతే.. నోటీసులు ఇచ్చామని విచారణ జరుగుతోందని చెప్పడానికో ఇచ్చి ఉంటారని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటి వరకూ మనీ ట్రయల్ కు సంబంధించి సీఐడీ దగ్గర ఎలాంటి ఆధారాలు లేకపోతే కేసులు ఎలా పెట్టారని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. టీడీపీ ఖాతాలోకి 27 కోట్ల రూపాయలు వచ్చాయని సీఐడీ అదికారులు చెబుతున్నారు. ఎవరు ఇచ్చారో కూడా సీఐడీ చెప్పడం లేదు కానీ.. ఈ మొత్తం స్కిల్ స్కామ్ కాంట్రాక్టు పొందిన వారే ఇచ్చారని ఇది లంచం అని సీఐడీ ఆరోపిస్తోంది. అయితే అవి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సభ్యత్వ రుసుమ అని.. సీఐడీ ఉద్దేశపూరవకంగానే తమను వేధిస్తోందని టీడీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేశారు. సీఐడీ తప్పుడు పద్దతుల్లో సమాచారం తీసుకుందని.. ఇప్పటికీ తమను వేధిస్తోందని ఇప్పటికే టీడీపీ హైకోర్టులో పిటిషన్ వేసింది. చంద్రబాబు బెయిల్ పిటిషన్ పై బధవారం విచారణ జరగనున్న సమయంలో మంగళవారం సీఐడీ నోటీసులు ఇవ్వడం.. కుట్రలో భాగమేనని టీడీపీ నేతలు అంటున్నారు. ఈ విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్తామంటున్నారు.



## రంగంలోకి వైసీపీ కొత్త సైన్యం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 14:
ఏపీలో సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలన్నీ గెలుపే టార్గెట్ గా పావులు కదుపుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా 175కి 175 సీట్లు గెలవాలని జగన్మోహన్ రెడ్డి పట్టుదలగా ఉన్నారు. ఇదే సమయంలో వైసీపీని ఓడించేందుకు టీడీపీ, జనసేన ఏకమయ్యాయి. దాంతో రెండువైపులా ఎవరి వ్యూహాలకు వాళ్ళు పదును పెడుతున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెండుపార్టీల సమన్వయ కమిటీలు క్షేత్రస్థాయిలో ఆందోళనలు, వ్యతిరేక ప్రచారం చేయటానికి రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. ఇదే సమయంలో జగన్ కూడా అనేక మార్గాల్లో ప్రజల్లోకి వెళుతున్నారు.

ఇందులో భాగంగానే జనాలను ఆకట్టుకోవటానికి కొత్తగా సైన్యాన్ని రంగంలోకి దింపారు. ఈనెల 10వ తేదీ నుంచి 23వ తేదీవరకు అన్నీ గ్రామ, వార్డు సచివాలయాల్లో నవరత్నాలపై పాజిటివ్ ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో నవరత్నాల ద్వారా చేసిన మంచిని, లబ్దిదారుల వివరాలను సచివాలయాల్లో డిస్ ప్లే చేశారు. వాలంటీర్లు,




గృహసారథులు సుమారు 4 లక్షల మంది ప్రతి ఇంటికి వెళ్ళి నవరత్నాలపై పాజిటివ్ ప్రచారం మొదలుపెట్టారు. వై ఏపీ నీడ్స్ జగన్ అన్న నినాదాన్ని జనాల్లోకి తీసుకెళ్ళటంలో భాగంగానే ఈ కొత్త ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో దాదాపు ఏడాదికాలంగా మంత్రులు, ఎమ్మెల్యేలు జనాల్లోనే తిరిగేట్లుగా చేశారు. అది అయిపోయిన తర్వాత సామాజిక సాధికార యాత్ర పేరుతో బస్సు యాత్రలను మొదలుపెట్టారు. అక్టోబర్‌లో మొదలైన ఈ యాత్ర డిసెంబర్ వరకు జరుగుతుంది. ఈ యాత్ర జరుగుతుండగానే నవరత్నాలపై సచివాలయాల ద్వారా కొత్త ప్రచారాన్ని మొదలుపెట్టేశారు. వాలంటీర్లు, గృహసారథులు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం ద్వారా కుటుంబాలకు అందిన లబ్దిని ప్రజలకు గుర్తుచేస్తున్నారు.

జగన్ వచ్చిన తర్వాత ప్రజా ప్రతినిధులకు పని బాగా పెరిగిపోయిందనే చెప్పాలి. ఒకప్పుడు ఎన్నికల్లో గెలిస్తే మళ్ళీ ఎన్నికలవరకు చాలామంది ప్రజా ప్రతినిధులు జనాల్లోకి వెళ్ళే వారు కాదు. వివిధ అవసరాల కోసం జనాలే మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతుండేవారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరిగే అవసరం చాలావరకు జనాలకు తప్పించారు. పథకాల లబ్దిమొత్తం ప్రభుత్వం నుంచి డైరెక్టుగా లబ్దిదారులకే అందుతోంది. ఇదే సమయంలో ప్రజా ప్రతినిధులనే జనాల్లో తిరిగేట్లుగా జగన్ ప్రోగ్రాంలు రూపొందించారు. మరీ కష్టం ఎంతవరకు ఫలిస్తుందో చూడాలి.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..
## ఏపీకి భారీ వర్షాలు.




ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 14 :
ఏపీకి మరోసారి వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో దక్షిణ అండమాన్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.ఈ ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారే అవకాశముంది**మిగతాది 3లో...**

## నష్టపోయిన వారందరికీ మేలు కలిగేలా
## టిడిపి జనసేన మేనిఫెస్టో..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 14:
టిడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో ఓ థీమ్‌కు క్రియేట్ చేసుకున్నాయి. జగన్ పాలన వల్ల నష్టపోయిన ప్రతీ వర్గం మళ్లీ కోలుకునేలా.. వారికి మేలు చేసేలా పథకాలు పెట్టాలని డిసైడయ్యారు.జగన్ రెడ్డి సర్కారులో చివరికి రేషన్ బియ్యం కూడా నిరుపేదలకు సక్రమగా చేరడం లేదు. ప్రతి వర్గం నష్టపోయింది. అందుకే అందరికీ మేలు చేసేలా మేనిఫెస్టోను ప్రిపేర్ చేయనున్నారు.తొలి సారి జరిగిన ఉమ్మడి మేనిఫెస్టో సమావేశంలో తెలుగుదేశం–జనసేన కలిపి 11 అంశాలతో మినీ మేనిఫెస్టోపై ఓ అంచనాకు వచ్చారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే సూపర్ 6 పేరుతో పథకాలను ప్రకటించింది. వీటికి తోడు జనసేన ప్రతిపాదించిన 5 అంశాలకు అంగీకారం తెలిపారు. జనసేన ప్రతిపాదించినట్లుగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా స్టార్టప్ సంస్థల ఏర్పాటుకు 10లక్షల వరకు సబ్సిడీ , ఆక్వా, ఉద్యాన, పాడి రైతులకు ప్రోత్సాహకాలు ఉండనున్నాయి. పేదలకు ఉచిత ఇసుక, కార్మిక సంక్షేమం వంటివి కొత్తగా మినీ మేనిఫెస్టోలో చేర్చారు. రాష్ట్రంలో సమస్యలు చాలా ఉన్నాయి. వివిధ వర్గాలకు ఇప్పటివరకు లేని సమస్యలను జగన్ సృష్టించారని ఈ సమస్యలను పరిష్కరించే అంశాలతో ఉమ్మడి మేనిఫెస్టో రూపొందిస్తామని రెండు పార్టీలు చెబుతున్నాయి. తుది మేనిఫెస్టో విడుదల చేసే ముందు వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో చర్చించాలని నిర్ణయించారు. సంపన్న ఆంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్రాభివృద్ధికి పెద్ద పీట వేసేలా ప్రణాళికలు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన చేయనున్నారు. అసమానతలు తొలిగి ఆర్థిక వ్యవస్థ బాగుపడేలా ప్రణాళికలు చేస్తున్నారు. మేనిఫెస్టోను రూపొందించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని ఇప్పటికే నిర్ణయించారు. నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలను ఇప్పటికే ప్రారంభించారు.

## జగనన్నవిద్యాకానుకలో రూ.120 కోట్ల స్కాం-
## జనసేన మరో సంచలన ఆరోపణ..!



3

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 14:
ఏపీలో వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న కుంభకోణాలు, అక్రమాలను రోజుకొకటి చొప్పున బయటపెడతామని వారం రోజుల క్రితం ప్రకటించిన జనసేన నేత నాదెండ్ల మనోహర్ ఇవాళ మరో సంచలన ఆరోపణ చేశారు.

## ఏపీ హైకోర్టులో జగన్ సర్కార్‌కు ఊరట.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 14:



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. సామాజిక పెన్షన్లు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు వైసీపీ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన కొత్త నిబంధనపై సమీక్షించేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ మేరకు పిల్‌పై జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. అనంతరం పిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. దీంతో వైసీపీ ప్రభుత్వానికి భారీ ఊరట లభించినట్లు అయ్యింది. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వైఎస్ఆర్ ఆసరా పెన్షన్లు పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. వృద్ధులతో పాటు వితంతువులు, ఒంటరి మహిళలతోపాటు దీర్ఘకాళిక సమస్యలతో బాధపడుతున్న వారికి సైతం ప్రభుత్వం పెన్షన్ ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకే కుటుంబంలో ఎంతమంది పెన్షన్ లబ్దిదారులున్నా ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు 2019 డిసెంబర్‌లో కొత్త నిబంధనను తీసుకువస్తూ జీవో నంబర్ 174 జారీ చేసింది. ప్రభుత్వ నిబంధనలతో ఒకే కుటుంబంలో ఉన్న వేర్వేరు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు రాకుండా నిలిచిపోయాయి. ఈ అంశంపై హైకోర్టులో ఓ ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది. ప్రభుత్వం ఇచ్చే సామాజిక పెన్షన్లు పొందే అర్హత ఉన్నప్పటికీ ఒకే కుటుంబంలో ఉన్నారన్న కారణంతో వీరికి ప్రయోజనం నిరాకరించడం సరికాదని పిటిషనర్ వాజ్యంలో అభ్యంతరం తెలియజేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఏపీ హైకోర్టు.. ఈ అంశం ఆర్దికపరమైన, విధానపరమైన అంశాలతో కూడినదని అభిప్రాయపడింది. ఈ వ్యవహారంలో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు ధర్మాసనం తెలిపింది. దీనిపై నిర్ణయాన్ని ప్రభుత్వ విచక్షణకే వదిలిపెడుతున్నట్లు స్పష్టం చేసింది. దీంతో పెన్షన్ లబ్దిదారుల ఎంపిక పూర్తిగా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల ఆధారంగానే ఉంటుందని తేల్చిచెప్పింది. దీంతో ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించినట్లైంది.

# ప్రథమనందీశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపి, ఎంఎల్ఏ, ఎమ్మెల్సీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14:
నవంబర్ 14 నుండి కార్తీక మాసం ప్రారంభం అయ్యింది. నంద్యాల పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి. పట్టణంలోని కేదారేశ్వర సమేత ప్రథమనందీశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు ప్రాతఃకాలముందే స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏక వార రుద్రాభిషేకం, అమ్మవారికి అర్చనలు నిర్వహించారు. కార్తీక పురస్కరించుకొని ఆలయానికి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాష హాజరయ్యారు. వీరికి దేవాదాయశాఖ అధికారులు పూర్ణకుంభంతో శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చారణలతో స్వాగతం పలికారు. ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎంపీ, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంతంలో నూతన రోడ్డుకు ఎంపీ తో కలిసి ఎంఎల్ఏ భూమిపూజ నిర్వహించారు. అలాగే దేవాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ.. నంద్యాల నవనందులకు ప్రసిద్ధిగాంచినదని, ప్రత్యేకంగా పవిత్ర కార్తీక మాసంలో ప్రథమనందీశ్వరస్వామి దేవాలయం ప్రాంతంలో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామని పేర్కొన్నారు. అలాగే కార్తీక మాసంలో నెల అంతటా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం. భగవంతునికి సేవచేయడం అన్నారు. ఇటువంటి కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఆలయ ఈఓ, ధర్మకర్త మండలి సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కార్తీక



మాసం మొదలుకొని డిసెంబర్ 14వ తేది వరకు భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని, ఈ మహత్తర కార్యక్రమానికి దాతలు, భక్తులు సహకారం అందించాలని కోరారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగుకుండా ధర్మకర్తలు మండలి, ఈఓ ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరిగిందన్నారు. భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకొని కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు కోరారు.

# టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు.

ఇందులో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనేది ప్రధాన నిర్ణయం కావడం గమనార్హం. 114 జీవో ప్రకారం ఎంతమందికి అవకాశం ఉంటే అంతమందిని రెగులరైజ్ చేస్తామని చైర్మన్ భూమన ప్రకటించారు. దీంతో పాటు పాలకమండలి నిర్ణయాల్లో ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 23 నుంచి అలిపిరి గోశాల శ్రీనివాస హోమం ప్రారంభించనున్నారు. టీటీడీ ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వనున్నారు. అందుకోసం మరిన్ని ఎకరాలు సేకరిస్తున్నారు. ఉద్యోగులకు ఇంటి స్థలం కేటాయించే ప్రాంతాలలో రూ. 27.65 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించారు. మరో రూ. 15 కోట్లతో అదనపు రోడ్డు నిర్మించనున్నారు. తిరుమల ఆరోగ్య విభాగంలో 650 మంది ఉద్యోగులను మరో ఏడాది పొడిగించనున్నారు. ఇందుకోసం రూ. 3.40 లక్షలు కేటాయించారు. మంగళం ఆర్టీవో కార్యాలయం నుంచి తిరుచానూరు రోడ్డు అభివృద్ధికి రూ. 15 కోట్లు కేటాయించారు. రేణిగుంట రోడ్డు నుంచి తిరుచానూరు వరకు రూ. 3.11 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. తిరుపతి పద్మావతి చిన్న పిల్లల ఆస్పత్రిలో నూతన టిబీ వార్డు నిర్మాణానికి పాలకమండలి ఆమోదం తెలిపింది. స్విమ్స్ ఆస్పత్రి భవనం ఆధునికీకరణకు రూ. 197 కోట్లు కేటాయించారు. కరీంనగర్‌లో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. సంప్రదాయ కళల అభివృద్ధికి టీటీడీ ఆధ్వర్యంలో ప్రాథమిక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. కలంకారీ, శిల్పకళా శిక్షణ కూడా ఇవ్వడానికి ఆమోదం తెలిపారు

# రాయలసీమ హక్కుల దినోత్సవ సభను విజయవంతం చేయండి.

## -నవంబర్ 16న రాయలసీమ హక్కుల దినోత్సవం.

## - బొజ్జా దశరథరామిరెడ్డి.



శ్రీబాగ్ ఒడంబడిక 86 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న రాయలసీమ హక్కుల దినోత్సవ సభను విజయవంతం చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం సమితి కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో నవంబర్ 16 న రాయలసీమ హక్కుల దినోత్సవ సభ నిర్వహణ ఆవశ్యకతను దశరథరామిరెడ్డి వివరించారు. సరిగ్గా 86 సంవత్సరాల క్రితం నవంబర్ 16, 1937లో మద్రాస్ నగరంలో ఆంధ్రపత్రిక యజమాని కాశీనాధుని నాగేశ్వరరావు గారి "శ్రీబాగ్" అనే పేరు గల ఇంటిలో రాయలసీమ పత్రం హక్కుల పత్రం పై ఆంధ్ర, రాయలసీమ నాయకులు సంతకాలు చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా సమితి అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తున్నామనీ అందులో భాగంగా న్యాయరాజధాని, సాగునీటి హక్కులు, ప్రాజెక్టుల నిర్మాణాలపై శాసనసభలో ఇచ్చిన హామీలను బొజ్జా ప్రస్తావించారు. అయితే ఈ హామీలను వేటిని నెరవేర్చకపోగా, కృష్ణా నది జలాలను నిలువ చేసుకోవడానికి ఉన్న అరకొర రిజర్వాయర్ల మరమ్మతులను కూడా చేపట్టకపోవడంతో గత మూడేళ్లుగా కృష్ణా జలాలను సముద్రం పాలు చేసిన విషయాలను అయన వివరించారు. రాయలసీమకున్న సాగునీటి హక్కులలో కూడా కోత విదించి, తెలంగాణకు కేటాయించేలాగా కేంద్ర ప్రభుత్వం గత నెల ఆరో తారీఖున తీసుకువచ్చిన చీకటి జీ.ఓ.ను అడ్డుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడాన్ని ఆయన ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ లబ్ధి కోసం రాజ్యాంగానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన చీకటి జీ.వో. ను రాష్ట్ర ప్రభుత్వం తమ రాజకీయ అవసరాల కోసం అడ్డుకోకుండా, రాయలసీమ హక్కులను పణంగా పెట్టడాన్ని బొజ్జా తీవ్రంగా విమర్శించారు. ఈ చట్టాన్ని నిలువరించకపోతే వర్షాలు బాగా పడిన సంవత్సరాల్లో కూడా కృష్ణా నదిలో నీరు ప్రవహిస్తున్నా, మన సాగునీటి ప్రాజెక్టులు నీరు పొందే హక్కులు లేకపోవడంతో పూర్తిగా వర్షాధారిత పంటలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది అని ఆయన ఆవేధన వెలిబుచ్చారు. ఈ ప్రాంతం త్రాగు, సాగు మరియు పరిశ్రమలకు నీటి కొరతతో తిరోగమ దిశలో ప్రయాణించే ప్రమాదాన్ని ప్రజలందరూ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

రాయలసీమ ఎడారిగా మారకుండా, ఈ చీకటి చట్టాన్ని అడ్డుకోవడానికి పాలకులపై ఒత్తిడి పెంచే దిశగా నంద్యాల పట్టణం శ్రీనివాసనగర్ లోని రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయం ప్రక్కన నవంబర్ 16న చేపడుతున్న రాయలసీమ హక్కుల దినోత్సవ సభలో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, రైతులు, ప్రజలందరూ పెద్దఎత్తున సభలో పాల్గొని విజయవంతం చేయాలని దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, వై.యన్.రెడ్డి, కొమ్మా శ్రీహరి, మహేశ్వరరెడ్డి, పట్నం రాముడు, భాస్కర్ రెడ్డి, షణ్ముఖరావు, క్రిష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం.

## -శ్రీరాములు వైసీపీ వార్డు ఇన్ చార్జ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14:
సంక్షేమమే జగనన్న లక్షం అని పొన్నాపురం కౌన్సిలర్ నారాయణమ్మ. వైసీపీ ఇన్ చార్జ్ శ్రీరాములు పేర్కొన్నారు . మంగళవారం పొన్నాపురం సచివాలయ 2 లో వైసీపీ శ్రీరాములు అధ్యక్షతనతో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్సజగన్) కార్యక్రమంకు మేష్మ పీడీ భాస్కర్ రెడ్డి హజరు అయ్యారు. ముందుగా సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి 2వ సచివాలయంకు చేరుకొని డిబిటి – నాన్ డిబిటి ద్వారా అందిస్తున్న నవరత్నాల పథకాల అమలు సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించిన అనంతరం వైయస్సార్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన వైయస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగనన్న అందిస్తున్న పాలనా వ్యత్యాసంను వివరిస్తూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే విషయాన్ని వివరిస్తూ వైకాపా ముఖ్యనాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలింటర్లతో కలిసి గృహాలను సందర్శించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.



## ఆగ్రహిస్తున్న.....

# అన్నదాత

ఆంధ్ర ప్రగతి గడివేముల నవంబర్ 14:
పాణ్యం నియోజకవర్గ పరిధిలోని గడివేముల మండలంలో రైతులు వేసిన పంటలకు వర్షాలు సకాలంలో కురవకపోవడంతో రైతన్నలు వేసిన పంటలకు నీరంద ఎండిపోతున్న తరుణంలో బానకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వారా అలగనూరు రిజర్వాయర్ కు నీటిని మళ్లించి అలగనూరు రిజర్వాయర్ ద్వారా గడివేముల మండలంలోని రైతన్నల పంట పొలాలకు నీరు అందించే దిశగా నీటిపారుదల శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయగా అందుకు విరుద్ధంగా అలగనూరు రిజర్వాయర్ లో తూము వద్దకు నీరు రాకుండా డిఈ మోహన్ రావు ఆదేశాల మేరకు లస్కరులు తూము వద్దకు నీరు రాకుండా అడ్డంగా మట్టి కట్టను వేసి నీటిని నిలుపుదల చేసామని చెప్పడంతో గడివేముల మండలంలోని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అలగనూరు రిజర్వాయర్ తూము వద్దకు నీరు చేరుకునే విధంగా చర్యలు చేపట్టాలని రైతు సోదరులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




# విజయవాడలో జరిగే నిరసన దీక్షను జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14:
రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్న కృష్ణాజలాల పునఃపంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ కు వ్యతిరేకంగా, రాష్ట్రంలో కరువు పరిస్థితులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఈ నెల 20, 21 తేదీలలో సీపీఐ రాష్ట్ర సమితి అధ్వర్యంలో విజయవాడలో జరిగే 30 గంటల నిరసన దీక్షను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నంద్యాల సీపీఐ కార్యాలయంలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్ధిన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, నాయకులు సుబ్బరాయుడు, శ్రీనివాసులు, నాగరాముడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితులు దారుణంగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. 440 మండలాల్లో కరువు తాండవిస్తుంటే కేవలం 103 మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిందని విమర్శించారు. జగన్ ప్రభుత్వం కరువుపై కేంద్రానికి నివేదిక పంపించలేదని, రాష్ట్రంలో పర్యటించి కరువును అంచనా వేసేందుకు కేంద్ర బృందాలను ఆహ్వానించలేదని మండిపడ్డారు. ఆయకట్టు ప్రాంతాలలోనూ సాగునీరు లేక లక్షలాది ఎకరాలు బీడు భూములుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సంప్రదింపుల సమన్వయకర్తగ మైలేరి మల్లయ్య నియామకం.




ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ నవంబర్ 14 :
ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన నేను జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతానికి , అనేక సమస్యల మీద పోరాటం చేసిన నాకు నా మీద నమ్మకంతో ఆళ్ళగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీతో సమావేశాల నిర్వహణ, సంప్రదింపుల సమన్వయ బాధ్యతలు ఇచ్చినటువంటి జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ కి, పిఎసి చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ కి, ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన, టిడిపి సమన్వయకర్త శ్రీ చింతా సురేష్ బాబు గారికి ధన్యవాదాలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ గారు నాకు ఇచ్చినటువంటి పదవిని బాధ్యతగా తీసుకొని 2014 నుంచి జెండా మోసిన ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని పోయి అలాగే కొత్తగా చేరినటువంటి ఇరిగేల రాంపుల్లారెడ్డి గారితో కూడా కలిసి రాబోయే రోజుల్లో ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో బలోపేతానికి నా ఆఖరి శ్వాస వరకు పనిచేస్తానని తెలియజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టిడిపి పొత్తులో భాగంగా టిడిపి, జనసేన పార్టీ పెద్దలు ఆళ్ళగడ్డ నియోజకవర్గం ఎవరికి టికెట్ ఇచ్చిన ఉమ్మడిగా పోరాటం చేసి వైసిపి పార్టీని గెలవకుండా బాధ్యత రెండు పార్టీల కార్యకర్తలను తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు పసుల నరేంద్ర యాదవ్, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, సురేష్ ,కేశవ తదితరులు పాల్గొన్నారు

# నేరడిగుంటలో ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

(ఆందోల్ /జోగిపేట మండలంలోని నేరడిగుంట గ్రామంలో అంగనివాడి కేంద్రంలో చిన్న పిల్లలకు స్వీట్స్,పండ్లు అందచేసి ఘనంగా నిర్వహించారు,మంగళవారం చిన్న పిల్లలతో బాలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మిద్దెల శ్రీదర్ రెడ్డి తెలిపారు,నేటి బాలలే రేపటి మన దేశ భవిష్యత్తు అని అని అన్నారు కార్యక్రమంలో విద్యాకమిటీ చేర్మన్ కోదండ కృష్ణ, బేగరి సుధాకర్, సుందర్,మన్నే సాయిలు, అంగనివాడి సిబ్బంది ఉన్నారు.

# కరుణామయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా జరిగిన చిల్డ్రన్స్ డే వేడుకలు.

## -పండిట్ నెహ్రూ భారతదేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్న విద్యార్థులు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14: నంద్యాల పట్టణంలోని శ్యామ్ నగర్ కరుణామయ ఉన్నత పాఠశాల, పుసులూరులోని కరుణామయ యు.పి స్కూల్ నందు చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ దండే వెంకట్ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా దండే వెంకట నరేష్ మాట్లాడుతూ పండిట్ నెహ్రూ భారత దేశ మొట్టమొదటి ప్రధానిగా భారతదేశానికి చేసిన సేవలను గుర్తుపెట్టుకుని అందరూ దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. రాయలసీమ ఆర్థో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగ పాఠశాలకు రావడం ఎంతో ఆనందించి దగ్గర విషయమని తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ ఆర్థో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి యువశక్తిగా ఎదిగి భారతదేశానికి వెన్నుముకగా ఉండి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని, విద్యార్థినీ విద్యార్థులు చదువుపై ఏకాగ్రత, శ్రద్ధతో ఉత్తమ ర్యాంకులు తెచ్చుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి మాట్లాడుతూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, వచ్చే అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులను కోరారు. డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా చిల్డ్రన్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానము, అకెడమిక్స్ లో ఉన్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోమాత యొక్క గొప్పతనం గురించి కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14: పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ %డ% పీజీ కళాశాల నందు మంగళవారం నాడు సస్టైనబుల్ ఫ్యూచర్ అనగా స్థిరమైన భవిషత్తు గురించి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణ రెడ్డి, పత్తిపాటి రామయ్య ,పూజ్య శ్రీ శోబిత మాత గౌమ ఫౌండేషన్,కాంచీపురం మరియు కళశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి హాజరైయ్యారు.రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ,గోమాత యొక్క గొప్పతనం గురించి వివరించారు.గోవు అన్ని విధములుగా స్వచ్ఛమైనది అని గోవు నుండి మనం ఎన్నో పొందవచ్చని తెలిపారు. గోవు పేడ మనకు పలు విధాలుగా ఉపయోగడుతుందన్నారు.గో పేడ పిడకల్ని దహించడం వలని మన పర్యావరనికి ఎంతో ఉపయోగం అని చెప్పారు.మనం కూడా గోవు సంరక్షణ శాలకు సహాయ పడవచన్నారు.కళాశాల విద్యార్థులకు అవగాహన కొరకు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ లో కూడా గోవు గురించి పరిశోధన కొరకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. గోవుల పై ఎన్నో పరిశోధనలు చేసి మరెన్నో కొత్త విషయాలు తెలుసుకోవాలన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామయ్య గారు తాను ఐదు సంవత్సరాల ఉన్నప్పటినుండి గోవుపై పరిశోధనలు ప్రారంభించారని తెలిపారు.పలు వేదాలను మన భాషలోనికి అనువదించడంలో 50 సంవత్సరాలకు పైగా చేస్తున్నారని తెలిపారు.వారు తయారు చేసిన పవర్ పాయింట్ ప్రదర్శనను విద్యార్థులకు వివరించారు. ప్రదర్శనలో భాగంగా రోగ్ వేద లోని పలు అంశాలను వివరించారు.అలాగే యోగ వల్ల మనకు కలిగే ఉపయోగాల గురించి తెలిపారు.వారు వీటిపై 13 పుస్తకాలను కూడా రచించానని కూడా తెలిపారు.మరియు గౌమాత గురించి ఎన్నో కొత్త విషయాలను తెలిపారు.

పూజ్య శ్రీ షోబిత మాత మాట్లాడుతూ గోవు గొప్పతనం గురించి వివరించారు.గోవు యొక్క పాల నుండి గోవు మూత్రం వరకు గోవు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు.300 గోవుల నుండి 15 మెగా వాట్స్ విద్యుత్ ని తయారు చేయవచ్చున్నారు.ఆవు నెయ్యి ఎన్నో రోగాలను నయం చేయగలదు అన్నారు.ఆవు పేడ తో ఇల్లు అలకటం వల్ల సూర్యుడి నుండి వచ్చే హాని కరమైన కిరణాల నుండి ఉపశమనం ఉంటుంది అన్నారు. అదేవిధంగా గోవు పేడ వలన భోపాల్ గస్ ట్రాజెడీ లో బయటపడ్డ కుటుంబాల గురించి తెలిపారు. గోవు మూత్రం మురికి నీరును శుభ్రపరచడంలో ఉపయోగపడుతుందన్నారు.

కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి గారు మాట్లాడుతూ అరబ్ కాన్ఫరెన్స్ లో జరిగిన విషయాలను గురించి తెలిపారు ఉదాహరణలా తెలుపుతూ నేడు జరుగుతున్న ప్రపంచ యుద్ధ సంగార్షణలో మాకు వేతిరేకించిని దేశాలకు ఇంధనం దిగుమతి చెయ్యము అని బెదిరించిన మనం గోవుల




ద్వారా మన సొంతంగా ఇంధనం తయారు చేసుకోవచ్చున్నారు.మన గ్యనం వలన మనకు స్థిరత్వం కలుగుతుంది అన్నారు.

శ్రీకాంత్ అల్లు, ఫౌండర్ ఆఫ్ సాయిల్ గారు మాట్లాడుతూ స్థిరత్వం మనకు ఎంతో అవసరం అన్నారు.మనకోసం మరియు తరువాత తారల కోసం గ్యానం అవసరం అన్నారు.రామయ్య గారు గత 50 సంత్సరకాలంగా వేదాలను శాస్త్రీయ పరిగణలోకి తీసుకురావటానికి చేసిన ప్రయత్నం గురించి తెలిపారు.శాస్త్రీయ రంగంలో వేదాలను అనుగుణంగా చేసుకొని సాధించిన వాటిగురించి తెలిపారు.మరియు మన జీవితం లో యోగ వలన ఉన్న ప్రయోజనాలను తెలిపారు. కళాశాల చైర్మన్ మరియు డైరెక్టర్ గార్లు కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను సత్కరించారు చివరిగా జాతీయగేయాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

# ఏపీకి భారీ వర్షాలు.

.ఈ నెల 16 నాటికి అది కాస్తా వాయుగుండంగా బలపడనుంది. ఈ ప్రభావంతో బుధవారం దక్షిణ కోస్తా, రాయలసీమలోని ఒకటి, రెండు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, పలుచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు జల్లులు కురిసే అవకాశముందన్నారు.

బాపట్ల, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, కడప, శ్రీ సత్యసాయి తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయన్నారు వాతావరణశాఖ అధికారులు. కొన్ని జిల్లాల్లో అయితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు.మరోవైపు తమిళనాడులో వర్షాలు దంచికొడుతున్నాయి. తమిళనాడులోని పలు జిల్లాలు, పుదుచ్చేరిలో రెండు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. కడలూరు, మైలాడుదురై, విల్లుపురం జిల్లాల్లోని విద్యా సంస్థలకు తమిళనాడు ప్రభుత్వం సెలవులు ప్రకటించగా.. పుదుచ్చేరి కూడా స్కూల్స్‌ను మూసివేసింది.తమిళనాడుకు ఎంతో కీలకమైన ఈశాన్య రుతుపవనాలు ఈ ఏడాది ఆలస్యంగా ప్రవేశించాయి. గతవారం సాధారణం కంటే 17 శాతం లోటు వర్షపాతం నమోదయ్యింది. ఆ రాష్ట్ర తాగు, సాగు నీటి అవసరాలకు ఈ రుతుపవనాలే పెద్ద దిక్కు.

# జగనన్న విద్యాకానుకలో

# రూ.120 కోట్ల స్కాం

## -జనసేన మరో సంచలన ఆరోపణ..!

. విద్యా శాఖలో ఓ స్కామ్ కు సంబంధించిన వివరాలను ఆయన ఇవాళ బయటపెట్టారు. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు ఇచ్చే జగనన్న విద్యా కానుకలో రూ.120 కోట్లు దారి మళ్ళినట్లు నాదెండ్ల ఇవాళ ఆరోపించారు.ఇటీవల ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ 5 కంపెనీలపై దాడులు చేసిందని, ఢిల్లీలో తీగ లాగితే ఆంధ్ర ప్రదేశ్ లో డొంక కదిలిందని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఉత్తరాంధ్ర నుంచి వయా తాడేపల్లి మీదుగా రాయలసీమకు ఇవి చేరాయా? అని ఆయన ప్రశ్నించారు. నిధులు ఎలా దారి మళ్ళాయి అనేదానిపై ఈడీ సమగ్ర విచారణ మొదలుపెట్టిందన్నారు.ఈ స్కాంలో 5 కంపెనీలు సిండికేట్ గా మారాయి అనేది అర్థం అవుతోందన్నారు.జగనన్న విద్యా కానుకలో భాగంగా ప్రభుత్వం నాసిరకం బూట్లు, చిరిగిపోతున్న బ్యాగులు ఇస్తోందని నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. కమిషన్ల కోసం ప్రభుత్వ పెద్దలు లాలూచీపడ్డారని, ఇప్పటి వరకూ జగనన్న విద్యా కానుక పేరుతో రూ.2400 కోట్లు నిధులు వెచ్చించారన్నారు. ఈ 5 కంపెనీలు వెనక ఎవరు ఉన్నారు? పేద విద్యార్థుల పేరుతో కోట్లు దోచేస్తున్నారని నాదెండ్ల నిలదీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నది 35 లక్షల మంది విద్యార్థులని, అయితే జగనన్న విద్యా కానుకకు పర్చేజ్ ఆర్డర్ పెట్టింది 42 లక్షలన్నారు. ఈ వ్యత్యాసంలో ఉన్న మొత్తం ఎటు పోతుందని అడిగారు.విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి మాత్రం పెద్ద మాటలు చెబుతూ క్వాలిటీ వాల్ అని విద్యార్థులను మభ్యపెడుతున్నారని నాదెండ్ల ఆరోపించారు. గోడ మీద చూపించే వాటికీ విద్యార్థులకు ఇచ్చే బూట్లు, బ్యాగులకు సంబంధం లేదన్నారు. ఎడమ కాలుకి 3వ నెంబర్ సైజ్, కుడి కాలుకి 5వ నెంబర్ సైజ్ షూస్ ఇస్తున్నారన్నారు. క్లాస్ వార్ అని చెప్పే జగన్ పేద విద్యార్థుల పేరుతో కోట్లు మళ్లిస్తున్నారని, పేద విద్యార్థులను, వారి తల్లితండ్రులను మోసం చేస్తున్నారన్నారు.



## మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా జరిగిన బాలల దినోత్సవం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14: నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని కరస్పాండెంట్ తెలిపారు. మన దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి స్వతంత్ర సమరయోధులు జవహర్లాల్ నెహ్రూ సందర్భంగా జన్మదిన సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం జరుపుకుంటున్న విషయము అందరికీ తెలిసిందే, ఈ సందర్భంగా మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ కు చెందిన వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి (జనరల్ మెడిసిన్), డాక్టర్ క్రాంతి కిరణ్ (ఆర్థోపెడిక్) లు ముఖ్య అతిథులుగా హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు అందరినీ అలరించాయి. ఇటీవల జరిగిన పరీక్షలలో/క్రీడలలో ప్రతిభ చూపిన వారికి ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ దస్తగిరి పర్ల మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14:

మంగళవారం ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ నిర్వహణలో మధుమణి సమావేశ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని షుగర్ వ్యాధి గురించి ప్రజా అవగాహన కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా షుగర్ వ్యాధి గురించి ఎలా వస్తుంది, ఎవరికి రావచ్చు, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన వైద్యం జాగ్రత్తలు, షుగర్ వ్యాధి వలన ఉత్పన్నమయ్యే సమస్యలు వాటికి నివారణ మార్గాలు, గర్భిణీ స్త్రీలలో వచ్చే షుగర్ వ్యాధి, చిన్నపిల్లలలో వచ్చే షుగర్ వ్యాధి తదితర విషయాలపై షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సోమశేఖర్ రెడ్డి, డాక్టర్ శైలజ, డాక్టర్ స్ఫూర్తి, చెవి ముక్కు గొంతు నిపుణులు డాక్టర్ మధుసూదనరావు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ కల్పన, డాక్టర్ సరిత, డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి ,న్యూట్రిషన్ స్పెషలిస్ట్ తేజస్విని వివరించారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణాలలో నగరాలలో, డయాబెటిక్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నారని, షుగర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండడం అవసరమని అన్నారు. షుగర్ వ్యాధి అదుపులో ఉంచుకుంటే ఏ ఇబ్బందులు తలెత్తవని, షుగర్ వ్యాధి పై సరైన నియంత్రణ లేకపోతే సమస్యలు ఉత్పన్నమవుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ పెసల సునీత, డాక్టర్ బండి భరత్ కుమార్ రెడ్డి ,డాక్టర్ దీపక్, డాక్టర్ లలిత పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్ఆర్ ప్రభుత్వం ధ్యేయం.

## -ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 14:

నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 40 వ వార్డు బైరమల్ వీధి నందు వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఎ శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి గడపకు వెళ్లిన ఎంఎల్ఎ శిల్ప రవి రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వారికి అందచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేయగా నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూర్చుతోందన్నారు. పారదర్శక పాలన అంటే ఇదే అన్నారువార్డు సచివాలయ వ్యవస్థ దానికి అనుసంధానంగా వాలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చాయన్నారు.ఏ గడపను తొక్కినా ముఖ్యమంత్రి పట్ల వారి కృతజ్ఞతాభావం కళ్ళల్లో స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు తెలిపిన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు మల్లికార్జున, నంద్యాల పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య జాకీర్ హుస్సేన్ నంద్యాల సచివాలయ కన్వీనర్ డాల్మి ల్ అమీర్, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ కలాం భాష శాదిక్ భాషా సమ్మద్ , బాసిద్, వైసిపి నాయకులు సత్యనారాయణ, ఆంధ్ర మెడికల్ రమేష్ , రవి, లక్ష్మీనారాయణ కిరణ్ కుమార్, కత్తి శంకర్ టివి రమణ ,రహంతుల్లా, బింగుమల్ల శ్యాంసుందర్ గుప్త, నాగరాజు,%ఞా% రసూల్,హరి, గన్ని కరీం సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్తి కొనుగోలు కేంద్రాలలోనే ప్రత్తిని అమ్ముకోవాలి:

## రాయికోడ్ మార్కెట్ చైర్మన్ విజయలక్ష్మి

(రాయికోడ్ ¯ మండల పరిధిలోగల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారిచే వ్యవసాయ మార్కెట్ కమిటీ, రాయికొడ్ మండలం మరియు మునిపల్లి మండలాల్లో ప్రకటించిన జిన్నింగ్ మిల్లులో 15-11-2023, బుధ వారం నాడు సీసీఐ వారి పత్తి కొనుగోలు కేంద్రాలు ఈ క్రింద తెల్పిన జిన్నింగ్ మిల్లులలో ప్రారంభించ బడునని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 1.కేతకి సంగమేశ్వర ఇండస్ట్రీస్,నగ్వార్,2.మంగళ్ మూర్తి కాట్ స్పిన్ ,మేళసంగం,3.రామేశ్వరం కాటన్ మిల్స్,మేళాసంఘం,4.శ్రీ కల్క కాటన్ ఇండస్ట్రీస్, మేళాసంఘం,5. తిరుపతి కాటన్ కార్పొరేషన్ నాగ్వార్,లలో ప్రారంభించబడును కావున రైతు సోదరులు, దళారుల వద్ద వివిధ మోసాలకు గురి కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు గల పత్తిని జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వము ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మి కనీస మద్దతు ధర (రూ.6,380/- నుండి రూ..7,020/-) పొందగలరని సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లకు సంబందించిన అన్ని చెల్లింపులు ఆధార్ లింకు ఖాతాలలో మాత్రమే జమ చేయ బడుతాయని,కావున పత్తి రైతులందరూ వారి యొక్క బ్యాంక్ ఖాతా పని చేస్తున్న విషయం దృవీకరించుకొని అట్టి ఖాతా ఆధార్ తో సరిగా లింక్ చేయబడినది అని నిర్ధారించుకొని ప్రత్తిని అమ్ముకోవాలని అన్నారు



# దేశంలో కార్తీక సందడి మొదలు

## సంపాదకీయం

## తెలంగాణలో బిజెపి సైంధవపాత్ర !

మంగళవారం 14-11-2023

కర్నాటకలో బిజెపి వ్యూహం బెడిసింది. అక్కడ ప్రజల ముందు బిజెపి పప్పులు ఉడకలేదు. కాంగ్రెస్ ఏదో వెలగబెడుతుందన్న నమ్మకం లేకపోయినా...ముందు బిజెపిని తరిమేయాలన్న కసితో ప్రజలు ఓటేసారు. ఎందుకంటే విపక్ష నేతలపై దాడులు, కేసులు ఇలా ఎన్నో రకాల వేధింపులు చేశారు. డికె శివకుమార్‌పై కేసులే ఇందుకు నిదర్శనం. రాజకీయ అవినీతిని చెండాడాల్సి వస్తే గట్టి చర్యలు తీసుకోవాలి. నిగ్గదీసి వారిని బోనులో నిలబెట్టాలి. కేవలం వేధింపులు కాకుండా పక్కా చర్యలకు పూనుకుని ఉంటే ప్రజలు హర్షిస్తారు. ఈ దేశంలో రాజకీయ అవినీతి, కార్పోరేట్ అక్రమాలు కలసిపోయి రాజ్యమేలుతున్నాయి. బిజెపి చేస్తున్న లేదా చేయిస్తున్న దాడులు కూడా అలాగే బెదరింపు వ్యవహారాలుగా మారాయి. తాజాగా తెలంగా ణలో కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఐటి దాడులు కూడా ఇదే కోవలోకి వస్తాయి. ఎవరి ప్రోత్సాహం, ప్రోద్బలంతో ఈ దాడులు చేశారన్నది స్వయంగా పొంగులేటే వెల్లడించారు. విషయమేమంటే బిజెపి చేస్తున్న రాజకీయాలు రానురాను ఏవగింపు కలిగించేవిగా ఉన్నాయి. బిజెపిని అధికారంలోకి తీసుకుని వస్తామన్న బిజెపి మాటలు కాస్తా పక్కదారి పట్టాయి. వ్యవహారం చూస్తుంటే బిజెపి వేస్తున్న ప్రతి అడుగూ.. బిఆర్‌ఎస్ అధికారం జారిపోకుండా, కాంగ్రెస్ గెలవకుండా చేస్తున్న ప్రయత్నాలుగానే ఉన్నాయి. ప్రజలు, రాజకీయ నాయకులు, విశ్లేషకులు చేస్తున్నట్లుగానే ఉన్నాయి. ఇకపోతే ఎన్నికలకు ముందు బండి సంజయ్‌ను మార్చడంపై అందరూ ముక్కున వేలేసుకున్నారు. స్పీడ్‌గా నడుస్తున్న బండిని వదలడంపై వచ్చిన విమర్శలకు నేటికీ బిజెపి నాయకత్వం వద్ద సమాధానం లేదు. పార్టీని గాడిలో పెట్టి పరుగులు తీయిస్తున్న బండి సంజయ్‌ను తొలగించడం అన్నది ఎవరి వ్యూహాలక చిక్కడం లేదు. కానీ మొత్తంగా ఇప్పుడు అర్థమయ్యిందల్లా పరోక్షంగా బిఆర్‌ఎస్‌ను అధికారంలో కొనసాగించడం లేదా..బిజెపి మద్దతుతో ప్రభుత్వం ఏర్పడేలా ప్లాన్ చేస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే అసలు విషయాన్ని వదిలేసి ఇప్పుడు బిసి సిఎం అంటూ చేస్తున్న ప్రకటనపై ప్రజలు చర్చించకుంటున్నారు. ఇంత దౌర్భాగ్యమా అని అనుకుంటున్నారు. బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించినా.. ఎస్సీ వర్గీకరణపై సాక్షాత్తూ ప్రధాని మోదీ నర్మగర్భంగా హామీ ఇచ్చినా ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం చేస్తున్నా కూడా ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. అయితే ఈ అంశాల ఆధారంగా కొంతమేర కాంగ్రెస్‌కు నష్టం కలుగుతుందని మాత్రం ప్రతి ఒక్కరూ అంచనా వేస్తున్నారు. ఇలా జరగాలని కూడా బిజెపి కోరుకుంటుందా అన్నదే అనుమనం కలుగుతోంది. అయితే పక్కాగా అధికారంలోకి రావాలన్న విషయంలో బీజేపీ నాయకత్వం విఫలమైందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. బీఆర్‌ఎస్‌కు తామే ప్రత్యామ్నాయమని, కేసీఆర్ సర్కారును గద్దె దించుతామని చెబుతున్న బీజేపీ నాయకతులు కార్యాచరణలో ఆ తెగువను చూపడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. బీజేపీని గెలిపిస్తే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించే విషయాన్ని జనంలోకి తీసుకెళ్లడంలో బీజేపీ విఫలమైందనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. 112 ఉపకులాలకు చెందిన బీసీ ఓటర్లున్నారు. రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో బీసీలే ఎక్కువ ఈ సామాజివర్గాన్ని ఆకట్టుకుంటే సీఎం సీటు వస్తుందనేది అందరికీ తెలుసు. బీజేపీ కేంద్ర నాయకత్వం కూడా ఇదే ఉద్దేశంతో బీసీ సీఎం నినాదాన్ని తెరమీదకు తెచ్చినా ఇక్కడ సీరియస్‌గా ఈ విషయంలో బిజెపికి చిత్తశుద్ధి లేదన్నది మాత్రం సుస్పష్టం. ఈ విషయాన్ని గాలికొదిలేశారనే విమర్శలున్నాయి. మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసేలా రాష్ట్ర నాయకత్వం ప్రచారం చేయడం లేదనే విమర్శలొస్తున్నాయి. దీనిపై ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపోతే ఎప్పుడూ పెద్దగా ఆసక్తి చూపని బిజెపి ఎన్నికల ముందు డ్రామాకు తెరతీసింది. ఎస్సీ వర్గీకరణ కోసం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నిర్వహించగా.. ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కావడమే గాకుండా...ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇదంతా కూడా ఎస్సీల్లో ఓ వర్గాన్ని కాంగ్రెస్‌కు దూరం చేసే ఎత్తుగడ గానే ఉంది. ఇంకా లోతుగా పరిశీలిస్తే బిజెపి ఎత్తుగడలన్నీ బిఆర్‌ఎస్ సూచనల మేరకే జరుగుతున్నాయని అర్థం అవుతోంది. కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి రాకుండా సైంధవపాత్ర పోషిస్తుందని అర్థం అవుతోంది. ఎస్సీల్లో మాదిగ ఉపకులాలకు చెందిన వారే ఎక్కువంగా ఉన్నారు. వర్గీకరణ కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా పోరాటం సాగుతోంది. ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 30 ఏండ్లుగా సాగుతున్న మాదిగల పోరాటంలో తాను తోడుగా ఉంటానని, మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఒక సహాయకుడిగా పనిచేస్తానని ఆయన చెప్పారు. ఇదంతా కూడా ఎన్నికలకు ముందు జరిగిన తతంగమని మరచిపోరాదు. ఒకదాని వెనక ఒకటిగా బిజెపి అనుసరిస్తున్న వ్యూహాలన్నీ, చేస్తున్న ప్రకటనలన్నీ కేవలం బిఆర్‌ఎస్ అధికారన్ని పదిలం చేసేవిగా ఉన్నాయి. దశాబ్దాల ఉద్యమం,యువకుల ప్రాణ త్యాగాలతో తెలంగాణ ఏర్పడితే..పదేండ్లు పాలన సాగించిన బీఆర్‌ఎస్ మాత్రం అన్నివర్గాల ప్రజలను మోసంచేసిందన్న ఆరోపణలున్నాయి. కెసిఆర్ నిరంకుశ విధానాలపై ప్రజలు ఆందోళనలో ఉన్నారు. కెసిఆర్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్న భావన కనినిస్తోంది. తెలంగాణ గౌరవాన్ని, అస్థిత్వాన్ని బీఆర్‌ఎస్ సర్కారు కాపాడలేకపోయింది. తెలంగాణలో ఓ నిరంకుశ ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు ప్రజలు పోరాడుతున్న తరుణంలో బిజెపి సైంధవ పాత్ర పోషించడం ద్వారా చరిత్రలో ఓ మచ్చను మిగల్చబోతోంది.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు

విజయవాడ,నవంబర్14

దేశంలో కార్తీక సందడి మొదలయ్యింది. ఆలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. కార్తీక మాసం తొలి రోజు కావడంతో విజయవాడ కృష్ణ ఘాట్ వద్ద భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం తొలి రోజు కావడంతో నదీ స్నానాన్ని భక్తులు తరలివచ్చారు. ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో కృష్ణా ఘాట్ మారుమోగుతోంది. కృష్ణానదిలో కార్తీకదీపాలను మహిళలు వదిలారు. కార్తీక మాసం సందర్భంగా భక్తుల రద్దీతో శైవక్షేత్రాలు నిండిపోయాయి. తమ సౌభాగ్యం కోసం, వారి భర్తల యోగక్షేమాల కోసం, మోక్షం పొందేందుకు కార్తీక మాసం నెల రోజుల పాటు విశేషమైన పూజలు చేస్తున్నారు. అందుకే కార్తీక మాసానికి సమానమైన మాసము లేదంటారు. శ్రీ మహావిష్ణువుకు సమానమైన దేవుడు లేడు. వేదముతో సమానమైన శాస్త్రము లేదు గంగతో సమానమైన తీర్థము లేదని అర్థం. కార్తీక మాసం శివుడికి, మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైనది. కార్తీక పురాణంలో కార్తీక సోమవారం, జ్వాలా తోరణం మహాశివుడి ప్రాముఖ్యతను తెలియజేస్తే బలి పాడ్యమి, ఏకాదశి, క్షీరాబ్ది ద్వాదశి శ్రీ మహావిష్ణువు ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తాయి. కార్తీక పురాణం లో కూడా మొదటి 15 అధ్యాయాలు ఈశ్వరుడి ప్రాముఖ్యతను, ఆఖరి 15 అధ్యాయాలు శ్రీహరి ప్రాధాన్యతను తెలియజేస్తాయి. ఈ ఏడాది నవంబరు 14మంగళవారం నుంచి కార్తీకమాసం ప్రారంభమవుతుంది డిసెంబరు 13 బుధవారం పోలిస్వర్గంతో కార్తీకమాసం పూర్తవుతుంది. ఏటా దీపావళి మర్నాడే కార్తీకమాసం ప్రారంభమవుతుంది. కానీ ఈ ఏడాది దీపావళి మర్నాడు కాకుండా రెండో రోజు నుంచి కార్తీకమాసం మొదలవుతోంది. సూర్యోదయానికి పాడ్యమి ఉన్న తిథే నెల ప్రారంభానికి సూచన. ఎందుకంటే కార్తీక స్నానాలు చేసేది బ్రహ్మముహూర్తం లోనే కదా..అందుకే నవంబరు 12 దీపావళి మర్నాడు నవంబరు 13 సోమవారం సూర్యోదయానికి అమావాస్య ఉంది. అందుకే నవంబరు 14 మంగళవారం సూర్యోదయం సమయానికి పాడ్యమి ఉండడంతో ఆ రోజు నుంచి ఆకాశదీపం ప్రారంభమవుతోంది. అంటే నవంబరు 14 మంగళవారం నుంచి కార్తీక మాసం మొదలవుతోంది. 15 బుధవారం యమవిదియ - భగినీహస్త భోజనం, 17 శుక్రవారం నాగుల చవితి, 20 కార్తీకమాసం మొదటి సోమవారం, కార్తావీర్యజయంతి, 22 యాజ్ఞవల్క జయంతి,23 మతత్రయ ఏకాదశి, 24 శుక్రవారం క్షీరాబ్ది ద్వాదశి, నవంబరు 26 ఆదివారం జ్వాలా తోరణం,27 సోమవారం - కార్తీకమాసం రెండో సోమవారం, కార్తీకపూర్ణిమ, డిసెంబరు 4 కార్తీకమాసం మూడో సోమవారం, డిసెంబరు 11 కార్తీకమాసం నాలుగో సోమవారం, డిసెంబరు 13 బుధవారం పోలి స్వర్గంతో ముగుస్తుంది. కార్తీకమాసం నెలరోజులూ అత్యంత నియమనిష్టలతో ఉంటారు. కార్తీమాసం నియమాలు పాటించేవారు కేవలం శాఖాహారం మాత్రమే తీసుకోవాలి. చలిగాలులు పెరిగే సమయం కాబట్టి ఈ నెలలో పేదలకు, అనాథలకు స్వెట్టర్లు, దుప్పట్లు, కంబళ్ళు దానం చేస్తే శివ కేశవుల అనుగ్రహం లభిస్తుంది. దానధర్మాలు గోప్యంగా చేసినవాటికి ఎక్కువ ఫలితాలు ఉంటాయన్నది గుర్తుంచుకోవాలంటారు పండితులు. కార్తీకంలో లైంగిక వాంఛలు పెంచే ఉల్లి, వెల్లుల్లి, మధ్యం, మాంసానికి దూరంగా ఉండాలి. కనీసం ఈ నెల రోజులు ఓ నియమంలా పాటిస్తూ పాపపు ఆలోచనలు, ఒకరికి ద్రోహం చేయాలనే ఆలోచనలు మానేయాలి. విశ్వాసం ఉంటే దేవుడిని పూజించండి లేదంటే మానేయండి... దైవదూషణ మాత్రం చేయవద్దు. దీపారాధనలకు తప్ప నువ్వుల నూనె ఇతరత్రా అవసరాలకు ఉపయోగించరాదు. మినుములు తినకూడదు, నలుగుపెట్టుకుని స్నానం చేయకూడదు. కార్తీక వ్రతం పాటించేవారు ఆ వ్రతం చేయని వారి చేతి వంట తినకూడదని పురాణాలు చెబుతున్నాయి.

## శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

### సాహూహిక అభిషేకాలు రద్దు

శ్రీశైలం,నవంబర్14

):శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభం అయ్యాయి. భక్తులు తొలిరోజే స్వామి అమ్మవారిని దర్ఇంచుకునేందుకు వచ్చారు. మంగళవారం నుంచి కార్తీక మాసోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ ఉత్సవాలు డిసెంబర్ 12 వరకు కొనసాగుతాయి. రద్దీ రోజుల్లో గర్భాలయ, సామూహిక అభిషేకాలను రద్దు చేసినట్లు దేవస్థానం వెల్లడించింది. భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. శని, ఆది, సోమవారాలతోపాటు సెలవు రోజుల్లో స్పర్శ దర్శనాలు రద్దు చేశారు. కార్తీక మాసంలో మంగళవారం నుంచి శుక్రవారం వరకు నాలుగు విడతలుగా స్పర్శ దర్శనాలను ఏర్పాటు చేశారు. టికెట్లు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంటాయని దేవస్థానం అధికారులు వెల్లడించారు. కార్తీక మాసంలోని శని, ఆది, సోమవారాల్లో భక్తులందరికి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తారు. రద్దీ ఎక్కువగా ఉంటే అమ్మవారి అంతరాలయంలో భక్తులు నిర్వహించుకునే కుంకుమార్చనను రద్దు చేసినట్లు వెల్లడించారు. శని, ఆది, సోమ, కార్తీక పౌర్ణమి, ఏకాదశి రోజుల్లో సామూహిక, గర్భాలయ అభిషేకాలు, స్పర్శ దర్శనాలు రద్దు చేశారు. సాధారణ రోజుల్లో కూడా సామూహిక, గర్భాలయ అభిషేకాలు పరిమిత సంఖ్యలో మాత్రమే అందుబాటులో ఉంటాయి.

పాతాళ గంగ వద్ద శౌచాలయాలు, స్త్రీలు దుస్తులు మార్చుకునే గదులకు, పాతాళగంగ మెట్ల మార్గం తదితర చోట్ల అవసరమైన మరమ్మతు పనులు పూర్తి చేశారు. కార్తీక సోమవారాల్లో లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి, కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం, పుణ్య నదీ హారతి ఏర్పాట్లు, కార్తీక మాసంలో ఆకాశ దీపం ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఉదయం 10.30 గంటల నుంచే అన్నదానం ప్రారంభిస్తారు. సాయంత్రం 6.30 గంటల నుంచి భక్తులకు అల్పాహారం పంపిణీ చేస్తారు. క్యూ లైన్లలో ఉన్నవారికి బిస్కెట్లు, మంచినీరు, అల్పాహారం పంపిణీ చేస్తారు. భక్తులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నామని ఈవో తెలిపారు.

## ఆ రెండు పార్టీలకు వారి కుటుంబాల మేలే ముఖ్యం

### - ప్రజల కష్టాల పట్టవు : బీజేపీ ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్, నవంబర్14 :

బీఆర్‌ఎస్ అంటే కేసీఆర్ ఫ్యామిలీ వికాస్ అని.. కాంగ్రెస్ అంటే గాంధీ ఫ్యామిలీ వికాస్ అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ కుటుంబ ప్రయోజనాల కోసం తప్పితే ఈ రెండు పార్టీలు ప్రజల మంచి కోరదన్నారు. కేసీఆర్‌కు సీఎంగా అవకాశం ఇస్తే అడుక్కునే పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. బై ఎలక్షన్ వస్తే కుర్చీ అక్కడే వేసుకున్న కేసీఆర్ ఆ తర్వాత ముఖం చాటేశారన్నారు. ఇప్పుడు హెలికాప్టర్ వేసుకుని వేట కుక్కల్లాగా ఓట్లు అడుక్కుంటున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో బీఆర్‌ఎస్ సర్కార్ ఉందన్నారు. “అంటే ఆగడు.. పంటే లేవడు” అంటూ ఎద్దేవా చేశారు. 10 ఏండ్లలో చేయని అభివృద్ధి 10 రోజుల్లో చేస్తారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఫక్తు రాజకీయాలతో తెలంగాణ ఆగమవుతోందన్నారు. కాంగ్రెస్ 70 ఏండ్లు అధికారంలో ఉండి గరీబ్ హఠావో.. ఇందిరమ్మ ఇండ్లు అని నినాదాకే పరిమితమైందన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్లు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పరిస్థితి మారిందని వ్యాఖ్యలు చేశారు. ఈ రెండు పార్టీల డీఎన్ఏ అవినీతి మాత్రమే అని అన్నారు. పూటకో అవినీతికి పాల్పడుతున్నాయని ఎంపీ ఆరోపించారు.సౌభాగ్యలక్ష్మి సంగతి కొత్త పథకం సరే.. గతంలోని నిరుద్యోగ భృతి ఏమైందని నిలదీశారు. బీసీ సీఎం అన్నా.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్తే వీరికి కడుపు మంటగా ఉందన్నారు. వాళు ళ చేయరు.. చేసేవాళ్లను విమర్శిస్తున్నారని అన్నారు. కుంభకర్ణుడిలా పదేళ్లు నిద్రపోయి.. పగటి వేష గాళ్లలాగా ఓట్లు అడుక్కునేందుకు వస్తున్నారన్నారు. కాపలా కుక్కలాగా ఉంటానన్న కేసీఆర్.. గుంటనక్కలా మారారని విరుచుకుపడ్డారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి వంత పాడే పార్టీ మజ్లీస్ అని.. వీరంతా తోడు దొంగలు.. గజ దొంగలన్నారు. తమది పీపుల్స్ మేనిఫెస్టో అని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ మేనిఫెస్టో ఉంటుందని తెలిపారు. ఇతర పార్టీల్లాగా అమలుకు సాధ్యం కాని హామీలు తాము పొందుపరచలేదన్నారు. పార్టీ నుంచి ఇతర పార్టీలకు వెళ్ళొద్దని కోరుకుంటున్నానని.. కానీ వారి వ్యక్తిగత అవసరాల కోసం వెళ్తే తాము చేసేదేముందని అన్నారు. బీఆర్‌ఎస్ మోసం చేయడం వల్ల విజయశాంతి బీజేపీకి వచ్చారని.. మళ్ళీ అక్కడికే వెళ్తారని అనుకోవడం లేదని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## బీఆర్‌ఎస్ పార్టీని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయి

హైదరాబాద్,నవంబర్14

: బీఆర్‌ఎస్ పార్టీని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయని సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం బేగంపేటలోని దేవిడి, తబేలా, వికార్ నగర్, భగవంతపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన 50 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగాయన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేశారని పేర్కొన్నారు. ఇన్నేండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ప్రజలు ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలని కోరుకుంటున్నారు. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ నాయకత్వంలో ఃఖీూ ప్రభుత్వం ఏర్పాటవుతుందని స్పష్టం చేశారు.

## ఓటమి భయంతో కాంగ్రెస్ నేతలు లేనిపోని ఆరోపణలు

ములుగు,నవంబర్14

:ములుగు బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలు నాగజ్యోతికి బ్రహ్మరథం పడుతున్నారని, ఆమెకు వస్తున్న స్పందన చూసి కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క ఓర్వలేకపోతున్నారని చెప్పారు. ఓటమి భయంతో కాంగ్రెస్ నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ములుగులో మాజీ ఎంపీ సీతారాం నాయక్‌తో కలిసి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రతి స్థానంలో కాంగ్రెస్‌ను ఓడగొట్టడమే తమ లక్ష్యమని చెప్పారు. సీతక్కవ వద్ద రేవంత్‌రెడ్డి ఇచ్చిన రూ.50 కోట్లు, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ నుంచి తెచ్చిన వందల కోట్లు సిద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. ఇప్పటికే రూ.50 కోట్లు ములుగుకు వచ్చాయని చెప్పారు. సీతక్క తమ మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వెల్లడించారు. సీతక్క ఆరోపణలపై ఎన్నికల కమిషన్, ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. గత 10 ఏండ్లలో ములుగును ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ములుగు జిల్లా చేశాం, మెడికల్ కాలేజీ తీసుకొచ్చామన్నారు. కొత్తగా మల్లంపల్లి మండలం, ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు చేశామని చెప్పారు. తాము చేసిన పని చెప్పి ఓట్లు అడుగుతున్నామని స్పష్టం చేశారు. కోవర్టు రాజకీయాలను ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని తేల్చిచెప్పారు.

## కార్తీక మాస వైశిష్ట్యం అమోఘం

### - శివకేశవులిద్దరికీ ప్రాముఖ్యం

తిరుమల,నవంబర్14

కార్తీకమాస వైశిష్ట్యం, దాని ప్రాముఖ్యత అందరికి తెలిసినదే. అయితే కార్తీక మాసంలో కార్తీక పురాణం చదివితే ఎంతో పుణ్యమని పెద్దలు .. పురాణ పండితులు చెబుతున్నారు. అంతేకాక కార్తీక పురాణాన్ని మహావిష్ణువు.. లక్ష్మీ దేవికి, శివుడు .. పార్వతీ దేవికి, బ్రహ్మ ..నారదుడికి వివరించారని పండితులు చెబుతున్నారు. అసలు కార్తీక పురాణం అంటే ఏమిటి.. పారాయణం చేయడం వలన వచ్చే ఫలితాలు ఎలా ఉంటాయి.. ముప్పై రోజులు ఉండే కార్తీకమాసంలో ప్రతిరోజు ఆ పరమేశ్వరుడిని పూజిస్తూ, ధ్యానిస్తూ, భక్తి పారవశ్యంలో మమేకమవుతూ పురాణాలలో తెలుపబడిన కార్తీకపురాణాన్ని ప్రతిరోజు ఒకో అధ్యాయంగా పఠిస్తారు. అయితే ఈ కార్తీకపురాణం ఏమిటి అంటే ఆ పరమేశ్వరుడి లీలలు, ఆ పరమేశ్వరుడిని పూజించడం, ధ్యానించడం, కార్తీక సోమవారం వ్రతం పాటించడం. తద్వారా కలిగే మార్పులు, చేకూరే ప్రయోజనాలు, తొలగే కష్టాలు ఇలాంటి ఎన్నో చిత్ర విచిత్రమైన కృత యుగం కాల ప్రజల అనుభవాల సమాహారమే కార్తీక పురాణం. ఈ కార్తీక పురాణాన్ని శివుడు .. పార్వతీ దేవికి, బ్రహ్మ ..నారధుడికి, మహావిష్ణువు.. లక్ష్మీ దేవికి చెప్పారని, తరువాత వశిష్ఠ మహర్షి .. జనక మహారాజుకు చెప్పగా ఆయన కార్తీక పురాణం విని కార్తీక మాసం మొత్తం ఆ విధంగా అనుసరించి దాన్ని భూలోక ప్రజలకు విస్తృతంగా తెలియపరిచాడని ప్రతీతి. మనం వెళ్లాల్సిన ఊరికి తప్పనిసరిగా బస్ లేదా ఇతర వాహనాలు ఏవో ఒకటి ఎక్కాలి, వాటికి డబ్బు వినియోగించాలి. మన ప్రయాణం సౌకర్యంగా ఉండాలంటే సీటు దొరకాలి.. ఇలా ఉంటే ఎంచక్కా ఎలాంటి సమస్య లేకుండా వెళ్లిపోతాం. అట్లాగే హిందూ సంప్రదాయంలో ఉన్న నమ్మకాలను ప్రామాణికంగా తీసుకుంటే ఆ పరమేశ్వరుడికి ఎంతో ఇష్టమైన ఈ కార్తీక మాసంలో, ఆ పరమేశ్వరుడు స్వయంగా పార్వతీ దేవికి చెప్పిన ఈ కార్తీక మాస విశిష్టతను, దాని నియమాలకు అనుగుణంగా పాటించడం వల్ల ఆ కైలాసవాసుని కరుణా కటాక్షాలు లభించి మోక్షాన్ని పొందుతారని, మరణానంతరం కైలాస ప్రాప్తి కలుగుతుందని పురాణం కథనాలు మరియు ఎన్నో కథనాల ఉదాహరణలు ఉన్నాయి. అలాంటి కథల సమాహారమే కార్తీక పురాణం. కార్తీక మాసంలో ఈ పురాణాన్ని చదవాలి. ప్రతిరోజు ఉదయాన్నే నిద్రలేచి స్నానం చేసి పూజ చేసుకుని, ఉపవాసం ఉండే వారు నియమాలు ప్రకారం ఉపవాసం ఉండి తరువాత సాయంత్రం శుభ్రంగా కాళ్ళు, చేతులు, ముఖము కడుక్కుని దగ్గరలో ఉన్న శివాలయం, లేదా ఏదైనా విష్ణు స్వరూప ఆలయానికి వెళ్లి దేవుడి దర్శనం చేసుకుని అటు తరువాత ఇంట్లో తులసి కోట వద్ద దీపం వెలిగించి మాస ప్రారంభం నుండి కార్తీక పురాణం లో పేర్కొన్నట్టు రోజుకొక ఆధ్యాయం చదవాలి. చదవగానే అయిపోయిందని కాదు, అందులో ఉన్న నిఘూడార్థం, దాని తాలూకూ విషయం, దాన్ని జీవితంలో ఎలా పాటించాలి వంటివి అవగాహన చేసుకోవాలి. మరొక ముఖ్య విషయం ఏమిటంటే ఈ కార్తీక పురాణం ప్రతీ కథలో ఏదో ఒక నీతి ఉండనే ఉంటుంది. దాన్ని అర్థం చేసుకుని నిజ జీవితంలో పాటిస్తే జీవితంలో ఎంతో గొప్ప మార్పు చోటుచేసుకుంటుంది.కాబట్టి కార్తీకమాసంలో కార్తీక పురాణాన్ని పఠించడం మరవకండి. సాధారణ రోజులకంటే ఎంతో గొప్ప పలితాన్ని ఈ మాసంలో పొందవచ్చుని పురాణాలు చెబుతున్నాయి